# మమకారమే ఆరని జ్యోతి

శ్రీమతి జి. భవానీ కృష్ణమూర్తి



"హలో డాక్టర్!" అతి పరిచయమైన కంఠధ్వని విని తలెత్తి చూసి, "హాయ్ కమలా!" రిలాక్సింగ్‌గా వెనుక్కి జార్లబడుతూ కమలని ఆహ్వానించాను.

"ఏమిటిలా బయల్దేరావ్?" అడిగాను నవ్వుతూ

"మిమ్మల్ని చూసిపోదామని తమరెలానూ యమ బిజీ తమరి దర్శన భాగ్యం కోసం మేమే తిప్పలు పడాలిగా మరి."

"కొయ్యి కోయ్ కోతలు! ఊరక రారు మహాత్ములు అన్నారు పెద్దలు. ఏదో పని లేకుండా నువ్వు మా ఆస్పత్రికి ఎందుకొస్తావు?"

"మహాత్ములు అనే పదం మీబోటివారికేగానీ, మాబోటి వారికి కాదు" అంది కమల భుజాన ఉన్న హేండ్ బేగ్ తీసి టేబుల్ మీద పెడుతూ

"మనందరం ఒక బోటులో ప్రయాణిస్తున్న వాళ్ళమేనోయ్. ఊ! ఇంక రూటు మార్చు తల్లీ. నీ భాష వినలేక ఛస్తున్నాను" చిరుకోపం ప్రదర్శించేసరికి కమల నవ్వేసింది.

కమల, నేను చిన్ననాటి స్నేహితులం తల్లిదండ్రుల ఉద్యోగ రీత్యా కొన్నాళ్ళు వేరు వేరు ఊళ్ళు తిరిగినా భూమి గుండ్రంగానే ఉందన్నట్లు చివరికి ఒకే చోట స్థిరపడ్డాము.

కమల సెక్రెటేరియట్‌లో పని చేస్తోంది. ఆఫీసు నుంచి ఇంటికి వెడుతూ అప్పుడప్పుడూ నా డిస్పెన్సరీకి వచ్చి కాసేపు కూర్చుని కబుర్లు చెప్పి మరీ ఇంటికి వెళ్ళటం అలవాటు.

"ఏమిటే కమలా, కబుర్లు?" అడిగాను

"ఏమున్నాయి కరుణా మామూలే ఈమధ్య నాలుగైదు రోజుల నుంచి అత్తయ్యకి ఒంట్లో బాగుండటం లేదు నీ దగ్గరకు తీసుకొద్దామని ఎప్పటికప్పుడే ప్రయత్నం కానీ, వీలు కుదిరి ఛస్తేనా? ఇంక ఈ వేళ మావయ్యగారికి చెప్పాను పొద్దున్న వచ్చారా?" అడిగింది కమల.

"ఆ! వచ్చారు"

"ఈ మధ్య ఆవిడ ఆరోగ్యం బొత్తిగా బాగుండడం లేదే. మందులూ అవీ రాసిచ్చావా?" దాని గొంతులో అత్తగారి ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది

"కమలా! ఆవిడ వచ్చింది డాక్టరు కరుణ దగ్గరకి అన్న విషయం గుర్తుందా నీకు? నా దగ్గరకు రావడం అంటే రోగానికి దూరం అయినట్లే అన్నాను, గొంతులో కించిత్తు గర్వాన్ని మేళవిస్తూ

"అందుకే అత్తయ్యకీ నువ్వన్నా, నీ వైద్యమన్నా గురి ఎక్కువ. నేనే దగ్గరుండి తీసుకొద్దామని నాలుగు రోజుల నుంచీ ప్రయత్నం కుదిరి...."

"అబ్బా! ఇంక సుత్తి ఆపవోయ్" విసుగ్గా అన్నాను.

"సర్లే! ఇంతకీ అత్తయ్యగారి అనారోగ్యం ఏమిటి?"

"చెప్పమంటావా?" కుర్చీలో ఇబ్బందిగా కదిలాను

"బాగుంది. నేనింత దూరం నిన్ను వెతుక్కుంటూ వచ్చింది ఈ విషయం కనుక్కోడానికి కాకపోతే మరెందుకనుకుంటున్నావు?" ఈసారి కమల నా మీద ధ్వజమెత్తింది, విసుగుతో.

"అదీ, ఇప్పుడు దొరికావు దొంగవి ఇందాకా ఊరక రారు మహాత్ములు అంటే పెద్ద ఫోజు కొట్టావుగా"

"అబ్బ వేళాకోళం చాలుగానీ, అసలు సంగతి చెప్పు"

"ఒకె! ఇక ఇప్పుడు డైరెక్టుగా పాయింటుకి వచ్చేస్తాను. కమలా! నువ్వు ఉద్యోగం చెయ్యకపోతే గడవదా మీ సంసారం?" నేనిలా సూటిగా అడిగేసరికి కమల కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"అంటే.... నీ ఉద్దేశ్యం...."

"నా ఉద్దేశ్యం కాదే పిచ్చి మొద్దూ చంటి, వెంటి అయిన ముగ్గురు పిల్లల్ని మీ అత్తగారి మీద వదిలేసి నువ్వు టింగు రంగా అంటూ ఉద్యోగం చెయ్యడం ఏమిటి?"

"కరుణా! మా అత్తగారు అలా నీతో అన్నారా?"

"కమలా! నువ్వు అపార్థం చేసుకోవద్దు, ఆవిడకి పెద్దగా అనారోగ్యం ఏమీ లేదు పెద్ద వయస్సు. దానికి తోడు ఈ ఎండలు. దానితో కాస్త నీరసం

నిస్తారణ అంతే కానీ ఆవిడ మనస్సుని ఏదో విషప్పురుగు తొలుస్తోంది "

"అంటే "

"అబ్బబ్బా! ఆ 'అంటే' 'కొంటే'లు కాస్సేపు కట్టి పెట్టు నేచెప్పేది పూర్తిగా విను" విసుక్కున్నాను

"సరే చెప్పు" ముఖం ఇంత చేసుకుని, నేనేం చెప్తానో అనే ఆరాటంతో నా మొహంలోకి చూస్తోంది కమల

"కమలా! నువ్వు ఉద్యోగం చెయ్యక తప్పనప్పుడు పిల్లల్ని చూసుకోడానికో ఆయాని పెట్టుకోవచ్చుగా "

"ప్లీజ్, కరుణా, చెప్పేదేదో సరిగా అర్ధమయ్యేలా చెప్పరాదూ?" కమల ఆత్రంగా అడుగుతుంటే నా మనస్సు విలవిల్లాడింది ఆ రోజు ఉదయం కమల అత్తగారు నాతో అన్న మాటలు గుర్తొచ్చాయి

"అమ్మాయ్! దాని మానాన అది టింగురంగా అంటూ తిరిగొస్తుంది ఆ పిల్లలు ముగ్గుర్నీ సముదాయించలేక నా ప్రాణం పోతోందనుకో నేను కన్న ఐదుగురు పిల్లల్ని పెంచడం, పెద్ద చేయడం, పెళ్లి పేరంటాలు, పురుడు పుణ్యాలు అన్నీ అయ్యాయనిపించి 'కృష్ణా రామా' అనుకుంటూ కూర్చోవచ్చనుకున్నాం ఇప్పుడు ఈ వయస్సులో ఆ వని పిల్లల బాధ్యత ఏమిటి చెప్పు మాకు? ఇంతకీ ఆయనగారు రిటైరవ్వడం, వాళ్ల పంచ బ్రతకాల్సి రావడం మా ప్రారబ్ధం అనుకో", ఆవిడలా అంటూంటే ఎలాగో అనిపించింది తనకి

"ఆవిడన్నదీ నిజమే ఈ కమలకి అసలు బుద్ధి లేదు " అని కమలని బాగా తిట్టుకుంది కూడా తను కానీ, వెంటనే కమల ఉద్యోగంలో చేరడానికి ఎదురైన పరిస్థితులు వారి కుటుంబ పరిస్థితులు గుర్తొచ్చి ఆ ప్రయత్నం మానుకుంది తను

ఏది ఏమైనా ఈ విషయం కమల చెవిన వేసి ఈ సమస్యకో పరిష్కార మార్గం చూడాలి అందుకే అసలు ఫోను చేద్దామనుకుంటూంటే కమలే వచ్చింది ఈలోగా

"కరుణా! ఏమిటలా బొమ్మలా కూర్చుండిపోయావ్?" కమల రెట్టించడంతో ఆలోచనల నుంచి తేరుకుని అసలు విషయం చెప్పేశాను

నర్స్ తీసుకొచ్చిన కాఫీ తాగేసి భారంగా నిట్టూరుస్తూ లేచి వెళ్లిపోయింది కమల

* * *

ఆ రోజు కమల ఆఫీసు నుంచి ఇంటికొస్తూ సమారు ముప్పై ఏళ్ల నడి వయస్సు స్త్రీని వెంటబెట్టుకుని వచ్చింది

చంటాడికి పాలు పడుతున్న సీతా రామయ్య కమలనీ, ఆవిణ్ణీ మార్చి మార్చి చూసింది

కమల 'అత్తయ్యా! రేపటి నుంచీ పిల్లల్ని ఈవిడ చూసుకుంటారు " అంది అత్తగారితో ఆవిణ్ణి పరిచయం చేస్తూ

"అదేమిటే నేను చూస్తూనే ఉన్నానుగా " దీర్ఘం తీసిందావిడ

"మీకు విశ్రాంతి అవసరం అని కరుణ చెప్పింది మీకు కాస్త ఆ నీరసం అదీ తగ్గే వరకూ ఈవిడ చూసుకుంటారు" అని చెప్పి ఆ వచ్చిన ఆవిడతో "మామీ! రేపటినుంచి రండి పొద్దున్న ఎనిమిది, ఎనిమిదిన్నరకి వచ్చి సాయంకాలం ఆరు గంటల దాకా ఉంటే చాలు ఈ పిల్లల్ని చూసుకుంటూ అత్తగారికీ, మావగారికీ వేళకి మందులు అవీ ఇస్తూ ఉండాలి" అంది

"అలాగేనమ్మా రేపుదయం వస్తాను" అంటూ వెళ్లిపోయిందావిడ

కాళ్ల కడ్డం పడుతున్న చంటాణ్ణి ఎత్తుకుని లోపలికి నడిచి వంట ప్రయత్నం మొదలు పెట్టింది కమల

మరునాటి నుంచీ చీకటితోనే నిద్ర లేచి వంట ముగించి, అందరికీ భోజనాలు పెట్టి తను తినీ, తినకనే హడావిడిగా ఆఫీసుకి పరుగెత్తడం, మళ్లీ సాయంకాలం పొద్దు గూకేక ఇల్లు చేరి మళ్లీ వంట భోజనాలు కమల యాంత్రిక జీవనంలో మార్పు లేదు

"హలో! ఆ! డాక్టర్ కరుణా స్పీకింగ్" పేషెంటుని పరీక్ష చేస్తూనే ఫోను ఎత్తి అన్నాను అలవాటుగా

"హలో డాక్టర్! నేను కమల భర్త రాజారావుని. మీరు వెంటనే బయలుదేరి ఒకసారి మా యింటికి రావాలి"

"వాటీజ్ ద మేటర్? వాట్ హేపెన్డ్" ఆత్రంగా అడిగాను

"కమలకి ఒంట్లో బాగా లేదు మా కెందుకో భయంగా ఉంది" రాజారావు గొంతులోని ఆదుర్దా గమనించి వెంటనే బయలు దేరాను

నేను వెళ్ళేసరికి కమలని ఒడిలో పడుకో బెట్టుకుని కాఫీ తాగిస్తోంది అత్తగారు సీతారావమ్మ

రాజారావు నాకు ఎదురొచ్చి లోపలికి తీసుకెళ్ళాడు


కమలని చూస్తే డాక్టరునైన నాకే చాలా భయం వేసింది రెండు మూడు నెలల్లో ఇంత మార్పా?ఆశ్చర్యపోయాను


మనిషి బాగా చిక్కిపోయి ఎముకల పోగులా తయారైంది కళ్ళకింద నల్లని చారలు పక్కనే కూర్చుని పరీక్షచేసి ఇంజక్షను ఇచ్చాను

" ఏమిటి మరీ ఇంత ఇలా తయారైంది? దానికి తోచకపోతే, మీరైనా నా దగ్గర కోసారి తీసుకురావాల్సింది కనీసం నాకు ఫోను చేసి ఉన్నా నేనైనా వచ్చేదాన్ని నాలుగైదుసార్లు ఆఫీసుకి ఫోను చేస్తే మామూలు మాటలే తప్ప తనకి ఆరోగ్యం బాగా లేదని మాట మాత్రంగానైనా చెప్పలేదు ఇది" అన్నాను కమల ముంగురులు సవరిస్తూ

ఏం చెప్పాలో తోచక చేతులు నలుపుకుంటూ నిలబడ్డాడు రాజారావు

"ఇది ఇలా తయారవ్వడానికి పాపిష్టిదాన్ని నేనే కారణం తల్లీ నా బిడ్డ పెళ్ళికోసం అప్పులుచేస్తే అవి తీర్చడానికి వేరే మార్గంలేక దీన్ని ఉద్యోగంలో పెట్టాడు నా కొడుకు పెళ్ళికి చేసిన అప్పులు తీరకుండానే పురుళ్ళు పుణ్యాలకి మళ్ళీ అప్పులు, నేను నీతో ఏదో మాట వరసకి అంటే నన్ను శ్రమ పెట్టడం ఇష్టంలేక ఈ ఆయాని పెట్టింది మొగుడు పెళ్లాం ఇద్దరూ సంపాదిస్తున్నారు కదా ఆయాకో వంద రూపాయ లివ్వలేరా అనుకున్నానే గానీ, ఇద్దరి సంపాదనలో మూడు వంతులు అప్పులు తీర్చడానికే పోతోందని, ఆలోచించలేక పోయాను ఆయాకి ఇవ్వాల్సిన వంద రూపాయల కోసం రెండు బస్సులు



దీపావళి కథలపై వ్యాసరచన పోటీలో మూడవ బహుమతి రు.100/- పొందిన వ్యాసం

# సామాజిక సమస్యల చిత్రీకరణ

పోటీకి ఎన్నిక అయిన కథలన్నిటిలో సామాజిక సమస్యల చిత్రీకరణ ఉండటం హర్షించదగిన విషయం. ఎంపిక అయిన కథలను వాటి స్థాయిని అనుసరించి వరుస క్రమంలో సమీక్షించాను.

## నాకూ ఓ ముహూర్తం పెట్టవే నాన్నా!

మధ్య తరగతి కుటుంబాలని వేధిస్తున్న సమస్యని రచయిత తీసుకున్నారు. తండ్రి అందరి పెళ్ళిళ్ళకి ముహూర్తం పెడుతూ ఉంటాడు. వాళ్ళ పెళ్ళిళ్ళు ఆయన ముహూర్తాలకి ఖచ్చితంగా అవుతాయి అని చెప్తూ ఉంటారు. కాని తన కూతురు వివాహం ఎప్పుడు జరిగేది మాత్రం చెప్పలేడు. తన వివాహం కాకుండా తల్లి తండ్రులకి భారంగా ఉంటున్న ఒక పడుచుపిల్ల మనసులోని భావాలను హృదయానికి హత్తుకునేలాగున చూపించారు.

## నేనేం చెయ్యానే, చెప్పవే అమ్మా?

ఈ కథ పిల్లల పెంపకాన్ని గురించి చెపుతుంది. పిల్లల భవిష్యత్తుని తీర్చిదిద్దవలసిన బాధ్యత మనపై ఉంటుంటానే ఆ విషయాన్ని మనం విస్మరించి వాళ్ళని ఏవిధంగా నెగెటివ్‌గా పెంచుతామో చక్కగా రాశారు. చిన్నప్పుడు మాటలని గురించి పిల్లలకి ఆశక్తి ఎక్కువ అవుతుంది. మనం ఏది చెప్పినా నిజమేనని నమ్ముతారు. పసితనం నుండే వారిలో తార్కికశక్తి పెంపొందేట్టు చూడాలని బోధ చేశారు.

## మోగని మువ్వ

ఈ కథ భమిడిపాటి వారి కీర్తిశేషులు నాటకాన్ని గుర్తుకు తెస్తుంది. ఒకప్పుడు లోక చక్రవర్తి మాదిరి వెలిగి తరువాత మిగిలిన కళాకారుని దుస్థితిని గురించి రాశారు. బతికి ఉన్నప్పుడు ఎంగిలి మెతుకులు వేయని మనం చచ్చిపోయిన తరువాత పిండి వంటలు భోజనం పెడ్తాం. కథలో నవ్యత లేకపోయినా చెప్పిన పద్ధతి బాగుంది.

## ఒంటిద్దు

ఈ కథ డబ్బు ఉన్న వాళ్ళ మూర్ఖత్వానికి అద్దం పడుతుంది. ఇతరుల బాధలు వినాలనుకొని పోదుం తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అను కొడుకువల్ల వచ్చే ఇబ్బందులు తెలిపారు. 'మూకా రాజా' తెలివిగా తన ప్రాణాలను తన యజమాని ప్రాణాలను ఏ విధంగా కాపాడింది తెలియ చేశారు. ఈ కథ ముళ్ళపూడి రమణగారి మరణం గుర్తుకు తెస్తుంది.

## గురుస్సాక్షాత్

ఈ నాటి విద్యా విధానానికి, సమాజ వ్యవస్థకి దర్పణం ఈ కథ. రమణారావుయ్యగారి బోటి ఉపాధ్యాయులు కొందరైనా ఉండబట్టే సోమగిరిలాంటి కఠిన హృదయాలలో మార్పువస్తున్నది. కనీసం ఒక్కరి మనసయినా మారిస్తే ఆ ఉపాధ్యాయుడి జీవితం ధన్యం అయినట్లే.

## తెల్లకాకి

ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఏ విధంగా నలిగి పోతున్నారో చక్కగా తెలియచేశారు. నీతి నిజాయితీకి స్థానం ఏ విధంగా లేకుండా పోతున్నది, పెద్ద హోదాలని అవలంబించే వాళ్ళు ఏ విధంగా ప్రవర్తిస్తున్నది తెలియపరిచారు.

— ఎ. రామారావు

మారి వెళ్ళాల్సిన దూరాన్ని బిక్క నడిచి వెళ్ళి నడిచి వస్తోందట ఆపీసులో కాపి తాగడం కూడా మానేసిందట ఇందాకా ఆపీసులో కళ్ళు తిరిగి పడిపోయిందని తీసుకొచ్చిన దీనితోటి ఉద్యోగస్తురాలు ఈ విషయం చెప్తే విన్న నా గుండె చెఱువైందనుకో తల్లీ ఇప్పుడు దీనికేమైనా అయితే నా కొడుకు గతి ఈ పసివాళ్ళ గతి ఏమిటమ్మా? ఆది తిరుగుతూంటేనే మాకూ సంతోషం నా కొడుక్కీ సుఖం ఈ ఇంటికీ కళ డబ్బు ఇవాళ కాకపోతే రేపు సంపాదించుకుంటాం మనుషులుపోతే ఆ లోటు మళ్ళీ పూడ్చుకోగలమా? అంత పెద్దావిడ వలవలా ఏడుస్తూంటే నిజంగానే నాకు చాలా జాలేసింది ఆలోచన లేకుండా అలా ప్రవర్తించిన కమలమీద కోపం కూడా వచ్చింది కానీ అంతలోనే వారి కటుంబ పరిస్థితీ ఆర్థిక ఇబ్బందులు తెలిసిన నేను కూడా సీతా రావమ్మగారు అన్న మాటలు పట్టుకుని కమలని హెచ్చరించడం గుర్తొచ్చి గిల్టీగా ఫీలయ్యాను

కమలకి చిన్నతనం నుంచీ ఆత్మాబిమానం ఎక్కువ ఎవరిచేత మాట పడదు తన కారణంగా మరొకరు ఏమాత్రం బాధపడడము సహించదు అత్తగారు నాతో చెప్పడం నేను తనని హెచ్చరించడంతో ఆమె మనస్సు గాయపడినట్టుంది తనని తాను హింసించుకుంటూ అత్త మామల్ని సుఖ పెట్టడానికి ఆహర్నిశలు పాటుపడి చివరికి ఈ స్థితికి వచ్చింది అప్పుడు నా

## మమకారమే ఆరని జ్యోతి

దగ్గర కళ్ళ నీళ్ళు పెట్టుకున్న ఆ అత్తగారే చిత్రంగా మారిపోయి ఆ కోడలి ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ కంట తడిపెట్టుకుంటోంది ఒకరిపట్ల ఒకరికి ఎంతటి అబిమానం? ఎంతటి అనురాగం! అత్తల అరళ్ళు కోడళ్ళు కొంటితనాలు లోక సహజం కానీ అవి మితిమీరి ఒకరి ప్రాణాలు బలిగొనే పరిస్థితి ఎర్పడడంకంటే విచారించాల్సిన విషయం ఏముంటుంది? ఒకరిపట్ల ఒకరికి అబి అబిమానం ఉండాలి ప్రేమ బావం పొంగి పొర్లాలి అత్తే తల్లి లాంటిది అని కోడలు అనుకుంటే కోడలే కూతురని అత్త అనుకుంటే – అనుకోగలిగే విశాల హృదయాన్ని ఇరువురూ పెంపొందించుకోగలిగితే ఏ చికులు చింతలు ఉండవు

ఆమ్మా కమలా! ఆప్యాయత పొంగిపొర్లుతున్న గొంతుతో పిలుస్తున్న సీతా రావమ్మని తృప్తిగా చూశాను

ఎలా ఉంది? కమల చేతిని చేతిలోకి తీసుకుంటూ అడిగాను

నాకేనే బాగానే ఉన్నాను నువ్వేలా పరుగెత్తు కొచ్చావేమిటి? అయోమయంగా భర్త అత్తగార్ల వైపు చూసింది కమల

నువ్వు ఆపిసులో కళ్ళు తిరిగి పడిపోయావని నీ స్నేహితురాలు తీసుకొస్తే నాకు కాళ్ళు చేతులు ఆడక అబ్బాయికి పోను చేశాను వాడొచ్చి కరుణకి పోను చేశాడు నేనేదో చాదస్తంగా కరుణతో అంటే

అబ్బెబ్బే! అదేం కాదత్తయ్యా ఏదో కళ్ళు తిరిగాయి అంతే అనేసింది కమల కంగారుగా.

అమ్మాత్రం అర్థం చేసుకోలేని అమాయకురాలిని కాదమ్మా నువ్వు ప్రాణాలమీదికి తెచ్చుకుంటూ అందించే సుఖం మా కొద్దే తల్లీ ఒరే అబ్బాయ్! ఆ ఆయమ్మకి ఇవ్వాల్సిన డబ్బు లెక్క చూసి ఇచ్చేయ్. కమల కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకుని అప్పుడు ఆఫీసుకి వెడుతుంది పిల్లల్ని నేనే చూసుకుంటాను. దీని ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదు అప్పులు అవే మెల్లగా తీరుతాయి పోతే పది రూపాయలు పట్టీగా పోతాయి ఆ! అంతే! ఖచ్చితంగా చెప్పేసింది సీతారావమ్మ

రాజారావు డబ్బు లిచ్చేసి మామిని వెంటనే పంపించేశాడు కమల వారిస్తున్నా వినకుండా.

మరి కాస్సేపు కబుర్లు చెప్పి వారి ఆతిథ్యాన్ని స్వీకరించి లేచి బయటికి నడుస్తున్న నేను. వివిధ భారతిలో నుంచి మమకారమే ఆరని జ్యోతి, అది మదిలోన సుఖమూ శాంతి బాలు సుశీల యుగళ గీతం విని ఒక్క క్షణం అలాగే నిలబడి పోయాను.

అందరూ అలా ఆలోచించ గలిగితే ఈ ఆత్మహత్యలు హత్యలు హింసాకాండలు జరిగేవా?

కట్నాలకోసం మాట పట్టింపుల కోసం అపార్థాలు పెంచుకుని చివరికి ప్రాణాలు బలి తీసుకునే ఈ పరిస్థితులెప్పుడు మారతాయో? దీర్ఘంగా నిట్టూర్పుస్తూ మెల్లగా నడవ సాగాను ■